:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 10.01.2023 ::

:: గానం : శ్రీ సందీప్ బృందం, ప్రముఖ నేపథ్య గాయకులు ::

**01.** పల్లవి : రాతిరిఁ పగలఁనేటి రెంటి నడుమనుఁ జిక్కి ।
ఊఁతగాన ... వెళ్లనీరో ... ఓ ఆశలాల ॥
॥ రాతిరిఁ ॥

**02.** చరణం : దైవమెప్పుడు గలఁడు తలఁచఁగ లేము గాని ।
కైవసమై జీవుఁడుండు కానరాదు గాని ।
పూవు పిందెవంటి పాపపుణ్యములఁ జిక్కినాఁడ ।
తోవచూపరో మాకు తొలు జన్మలాల ॥
॥ రాతిరిఁ ॥

**03.** చరణం : లోకము మాయామయమై లోనుఁగాకుండుఁ గాని ।
జోక పరమాత్మలోనే సోదించము గాని ।
కైకొని మూసితెరచే కనురెప్పలనుఁ జిక్కి ।
వాకిలిఁ గని జూపవో వద్దనున్న కాలమా ॥
॥ రాతిరిఁ ॥

**04.** చరణం : రూపము విజ్ఞానమే రూఢి కెక్కనైతిఁ గాని ।
కాపు శ్రీ వేంకటేశుఁడే గతి గంటిఁ గాని ।
ఈ పాటి నేనైతే ఇహపరాలకుఁ జిక్కి ।
పైపూఁత లేమి గానఁ పాలించవో గురుఁడా ॥
॥ రాతిరిఁ ॥

- - -


:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 10.01.2023 ::

:: గానం : శ్రీ సందీప్ బృందం, ప్రముఖ నేపథ్య గాయకులు ::

**01.** పల్లవి : రాతిరిఁ పగలఁనేటి రెంటి నడుమనుఁ జిక్కి ।
ఊఁతగాన ... వెళ్లనీరో ... ఓ ఆశలాల ॥
॥ రాతిరిఁ ॥

**02.** చరణం : దైవమెప్పుడు గలఁడు తలఁచఁగ లేము గాని ।
కైవసమై జీవుఁడుండు కానరాదు గాని ।
పూవు పిందెవంటి పాపపుణ్యములఁ జిక్కినాఁడ ।
తోవచూపరో మాకు తొలు జన్మలాల ॥
॥ రాతిరిఁ ॥

**03.** చరణం : లోకము మాయామయమై లోనుఁగాకుండుఁ గాని ।
జోక పరమాత్మలోనే సోదించము గాని ।
కైకొని మూసితెరచే కనురెప్పలనుఁ జిక్కి ।
వాకిలిఁ గని జూపవో వద్దనున్న కాలమా ॥
॥ రాతిరిఁ ॥

**04.** చరణం : రూపము విజ్ఞానమే రూఢి కెక్కనైతిఁ గాని ।
కాపు శ్రీ వేంకటేశుఁడే గతి గంటిఁ గాని ।
ఈ పాటి నేనైతే ఇహపరాలకుఁ జిక్కి ।
పైపూఁత లేమి గానఁ పాలించవో గురుఁడా ॥
॥ రాతిరిఁ ॥

- - -